నారాయణ శతకము

13348

శ్రీ రామ జయము



నారాయణశతకము

ఇది

భక్తజనులకు పారాయణమున కుపయోగ

పడునటుల

వెంకటకృష్ణయ్యగారి ప్రణీతంబై

పలమనేరు తాలూకా

మొరం గ్రామం నివాసియగు

పసిగె వెంకటమునిరెడ్డివల్ల

శ్రీ శారదా ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపబడెను

చిత్తూరు

1917.

శ్రీరామజయం.

శ్లో॥ గురుబ్రహ్మా। గురోర్విష్ణు। గురుదేవో మహేశ్వర
గురుసాక్షాత్ పరబ్రంహ్మా। తస్మై శ్రీ గురువేనమః

నారాయణశతకము.

నారాయణాయనునామమే పారాయణాయనుభక్తితో
నోరూరనీవేబల్కవే ధీరవ్రతానందంబునన్।
యేరోగముల్ తనువంటవె యిఖజన్మమేలేదేకదే
నారమ్మనీరహస్యము నారాయణా ॥నా॥
కవిరాజరాజహృత్కంజంబునన్ కవనంబుగామదినుంచవే
శివుడాదిగాజపియింతురే శిద్ధంబునీలోనేగని।
ధ్యానంబుగామదినుంచవే భవబంధముల్ తెగిపోవునే
నాగాదునీవేనమ్మవే నారాయణా ॥నా॥
కాలాంతకాలంబాయనే కడతేరదర్శనమిచ్చునే
లీలావతారములందగా లీయంబుగామదిజేర్చవే।
భూలోకసంచారంబులే ముందుండిదెల్పుచువత్తురే
నాలోననే నేనేయని నారాయణా ॥నా॥
జ్ఞానంబునన్ కర్మంబులన్ కడతేరచిత్తమునిల్పవే
తానేయదన్ గనవచ్చునే దైవంబుతానేయనే
నిర్వాణంబునన్ కుదిరుండ వేదాదాపునన్ ఫలమిచ్చునే
నానాటివర్తనదెల్పునే నారాయణా ॥నా॥

గణనాథునిఁ బ్రార్థింపవే గనుఁగొంటినాజ్ఞాన చక్రంబు
మణిపీఠమందమరున్న శ్రీమన్నాథుఁడేగనిపించెనే [నఁ
క్షణీకంబునఁ క్షణేకంబునఁ సాక్షాత్కరింపుచు మేలుగా
నణయోర భేధము దెల్పునే నారాయణా ॥నా॥
కఁ మోదికఁ బామల్ మదిఁ గురుభక్తిచేగురుల్ విరాళం
బై నరూపంబునఁ గనేరహస్యముఁ బోధింతురే
యిమ్మైత్రనవాక్యములఁ మనోజ్ఞంబంచు పల్కుచునుండవే
నమ్మాళ్ళులై సాదింతురే నారాయణా ॥నా॥
మనుసాజపాజపహంసగా మానంబుగానారాయణా
యనునామమే మానంబుగా యామారకఁ పఠియింపవే
తనుదానెయీతనువుఁ సదామనుజూచునే
దివ్యంబుగానను లేపనంబైనట్టిశ్రీ నారాయణా ॥నా॥
తత్వంబిదేమనిచూడగా దైవంబిదేమనిచూడగా
సత్వంబిదేమనిచూడగా సాక్షాత్కరంబిదిగాదకే।
తత్వమశివాక్యార్థంబిదే తనలోనె తానరిగేదిదే
సత్వంవినామరి లేదుగా నారాయణా ॥నా॥ [చుఁ
నారాయణాయనువాక్యమే నానాలుకంరూఢిగాపలుకు
యేరూపులఁ మొదలోగనే సారూప్యమైగనుపించునే।
నీరూపుచూపున బుద్ధిచే నెయ్యంబుగానీవేగనే
నారాయణుండేవచ్చునే నారాయణా ॥నా॥ 10

నారాయణాయనునామమే నానాలుకన్ బలికింతురా
నీరూపమేగనుపించరా నీవేవినాదురి లేదుగా।
నారావమే చెవినుంచరా నన్నికమన్నన శేయరా
నారాయణావినవయ్య శ్రీ నారాయణా ॥నా॥
పూదేవదేవాపల్కరా వున్నర్థమింతనిదెల్పరా
పాదాబ్జతీర్థముసర్వదా పరమౌషధంబిప్పించరా।
ఓదైరుజాబాధైవృధా నాదైమనోజూదైన యీ
నాదేహమేకడతేర్చరా నారాయణా ॥నా॥
నానాదురాచారంబులన్ నారీమణీసంఘంబులన్
మానాభిమానేచతన్ సదామరిగున్నదిన్ బరిగొన్నదిన్
నీనామతారకమెంచగా నిశ్శేషమైపోదావెసన్
నానేరముల్ మన్నించరా నారాయణా ॥నా॥
వినవేయిదేసమయంబునన్ వేవేలకుంరక్షింపవే
దినవృద్ధిగాభవదంఘ్రులున్ తెలియంగదర్శనమియ్యవే।
జననాదికర్మాళియుత్తమా సంకల్పముల్ దేలింపవే
ననుగన్నతండ్రివిగాదటే నారాయణా ॥నా॥
పవమాననందనజీవనా భక్తావళీహృద్భావనా
దివిజేంద్రనందనవందనా దీనావనాగరుడాసనా
భవమోచనాస్మృతిరంజనా కవిరాజరాట్ దివ్యాంజనా
నవమోహనాశివసాధనా నారాయణా ॥నా॥

గరుడధ్వజాకనకాంబరా కమలాపతేహృదయేశ్వరా
పరమాత్మమాధవకేశవా ప్రద్యుమ్నయాదవసాంబవా
శరణాగతామరజీవనా చక్రాంగదాపరసాధనా
నరసింహప్రహ్లాదప్రియ నారాయణా ॥నా॥
జననాదిదేహములన్ జనుల్ మణిగాక జేసినకర్మముల్
తనువంటిబాధలుజేయుచో ధైర్యంబునీవై యుండవే।
తనుపోషణా ధనరాశివై దారిద్రముల్ తొలిగింపవే
ననుగాచివెంబడి రాగదే నారాయణా ॥నా॥
భూదేవిభారముమాన్పగా భూమిన్ జనానందంబుగా
శ్రీదేవితోనవతారమై సృష్టిన్ మహావిష్ణుండవై।
మోదంబునన్ గాండీవికిన్ ముందుండిభారముమాన్పవో
నాదేవుడానీవేకదా నారాయణా ॥నా॥
తాపత్రయాజ్ఞలుచిత్తమున్ దందహ్యమానంబైనచో
దాపైసదాతనుకర్మముల్ తగులంగనీకునుమేలుగా
కాపాడుచున్ యెదురయ్యబల్ కరుణారసంబునవేడ్కతో
నాపాలిదైవంబాదువా నారాయణా ॥నా॥
శ్రీలక్ష్మిదేవినిగూడిమేల్ సృష్టిస్థితుల్ చెలువొందగా
త్రైలోక్యముల్ వెలిలోన సంతతవృద్ధిచేరక్షింపుచున్।
వాలాయమున్ నానాలుకన్ వర్ణింపుచున్ నీలీలలున్
నాతోనవెల్గుచునుందువా నారాయణా ॥నా॥ 20

యెన్నెన్నిజన్మములెత్తుచున్ యెరికింతలేకనుజీవుడై
కొన్నాళ్ళలో తెలివొంది సద్గురుభక్తిచేనతిజాగ్రతన్
చెన్నొందికన్నులజూచుచున్ శ్రీపాదముల్ మదినెంతురా
నన్నేలుదైవమునీవుకా నారాయణా ॥నా॥
భూచక్రమందునపుట్టితిన్ పోరానిపోకలపోయితిన్
రాచూడచూడగసద్గురు రాహస్యమున్ మదినిన్ గని।
లోచూచువేళలో నిండిహంసారూఢుడై
నాచూపులోనీవుందువో నారాయణా ॥నా॥
శ్రీమన్ మహాలక్ష్మియురః సృష్టిస్థితుల్ చెలువొందగా
యేమారకన్ పీతాంబరం బేభూషణంబై యుండగా।
మామేకమున్ నారాయణా స్మరణేగ తేయను వేళలో
నామేనియందమరుందువో నారాయణా ॥నా॥
బృందారకావరులాదిగా ప్రీతిన్ మనోభీష్టంబుగా
విందుల్ వినోదంబుల్ సదానందంబుగాపొందించగా
బృందావనాంతరభూమిలో ఖేలుపొందుచున్ రేపల్లెలో
నందవ్రజంబునమెల్గవా నారాయణా ॥నా॥
త్రాసాంతరంబేబిందువై తన్వ్యానుపంచకరూపమై
గ్రాసాదిపోషణవృద్ధియౌ కాయంపురంబున నామదిన్।
శ్వాసల్ గనేపరహంసతో సంయోగమైనినుచూడగా
నాసాగ్రమందేయుందువో నారాయణా ॥నా॥

పుట్టిందిమీాదిగమీాకథల్ బోధింపనేవినుచుండుగా
పుట్టిందిమీాతిరువడిగళే భాదంబులోఁపూజింతుగా।
దిట్టంబుగామీానామమే దినవృద్ధిగాస్మరియింతుగా
నట్టింటదేవరనీవెకా నారాయణా ॥నా॥
సవ్యాపసవ్యములందు యీాజననంబునన్ కర్మంబులై
ద్రవ్యంబులై బాధించుగా ధైర్యంబులేమికివేగమే।
దివ్యఔషధంబైనట్టియీా తిరువడిఘుతీర్థమునందు బల్
నావ్యాధినిన్ తెగగొట్టవే నారాయణా ॥నా॥
శమ్మున్నయీాకాయంబునన్ కర్మద్వయంబునజేయుచున్
నమ్మున్ననామనసేసదా ఓంకారమానీరూపమె
బ్రింహాండనాయకుడంచునిన్ భావంబునేగనుఁవేళలో
నమ్మున్నదేహాత్మంబునన్ శ్రీ నారాయణా ॥నా॥
రోగాలుపుట్టినట్టి యీారోతంటుదేహము వేగమెపోఁగొట్టి
నామొరయాలకింపుచు వచ్చియీాకారుణ్యంబునన్
యోగీశ్వరేశ్వరనన్ను మేల్కొందింపవేయీావేళలో
నాగేంద్రశాయివైయున్న శ్రీ నారాయణా ॥నా॥
లాలింతయుంలేదయ్య ధైర్యంబేమియున్
నిలదయ్యనాజీవంబులన్ వడిలేమిచెజీర్ణంబులై
చెలియింపుచున్ తావుల్ గతుల్ మెయిండశ్శైన్ యిఖన్
నీవేగదానావేధలన్ తొలగించుటల్ నారాయణా ॥నా॥ ౨౦

అన్నంగతంబైయీ ఘటంబై రాకపోకలుగల్గుచున్
ఉన్నంతనామదిగానకే నుర్విన్ వృథాజీవుండనై
బన్నంబులన్ వేసారుచున్ బడజాలరాజగధీశ్వరా
నన్నాదరించేవేళలో నారాయణా ॥నా॥

కడిగండముల్ గాచేమహా కారుణ్యాదైవంబై ధరన్
కడలేనికోరికలిచ్చు వెంకటభర్తయై చెలువొందుచున్।
పడిగల్ వెయిన్ బలుకాయంబునన్ బంగారుఛాయలు వెల్గగా
నడికొండపై నెలకొన్న శ్రీ నారాయణా ॥నా॥

ఒడిగల్గుడంకెలువేయుచున్ నడచేహజారినిస్వారియై
ఉడురాజమాణిక్యంబుతో నురువైనగంగాదేవితో
జడలేకిరీటంబై ఉమాసతితో విరాజంబైనయా
నడికన్ను వేల్పునుగూడినా నారాయణా ॥నా॥

ధీచాతురిన్ తత్సంగతిన్ దినవృద్ధిగా జేసేతరిన్
ఆచార్యబోధించేవిశేషంబునన్ స్మృతిన్ వినువేళలో
వాచాజపాజపమందునిన్ వర్ణింపుచున్ మది బేర్కొనె
నామూర్తికిన్ కనుపించవే నారాయణా ॥నా॥

పులితోలుశాలువచుంగుతో భూతిర్మయాకారంబుతో
బల్ భూతభేతాళంబుతో బ్రహ్మాండభాండవపుస్కతో
చెలువొందశూలము వెల్గగా శ్రీకంఠమున్ కళలూరగా
నలువొందశంభునిగూడినా నారాయణా ॥నా॥

జీవంబునన్ ఠావుల్ గతుల్ జగిదప్పి మైమఱచేన్ మదిన్
దైవానుకూలంబేయికన్ దాదాపుమార్గము దెల్పగా
నీవేయితఃపరమన్నహీ నిజమంచు నెంచితిరా వెసన్
నావర్తమానము దెల్పితిన్ నారాయణా ॥నా॥
భక్తిన్ మనోయుక్తిన్ భవత్పాదారవిందంబులన్ సదా
రక్తిన్ జపాజపమందు ముద్రాసక్తిచేకన్ గంటినే
ముక్తుండనై నినుజూచుచున్ మోదంబునన్ సేవింతురా
నక్తంచరాసురమర్దనా నారాయణా ॥నా॥
జీమూతమైఅజ్ఞానమున్ చిత్తంబుగప్పువేళలో
నేమంబుదప్పించి బలోత్కామంబు హెచ్చేవేళలో
కామాదిషడ్వర్గంబులే కంబైకలంచేవేళలో
నాముందటన్ గన్పింపవా నారాయణా ॥నా॥
శయనించువేళలో నొంటిసంచారంబు జేసేవేళలో
దయలేకదుర్మార్గుల్ వడిన్ దాపైభ్రమయించువేళలో
భయమందువేళలో కింకరుల్ భర్జించువేళలో
నీవునానయనంబులన్ పొడజూపరా నారాయణా ॥నా॥
శ్రీమన్మహాలక్ష్మీశ్వరా శ్రీకంఠమానసతారకా
సోమర్క్షనేత్రాలోక సుత్రామవందితభావనా
యేమారకన్ బ్రహ్మాండముల్ యేకస్వరూపంబైననీ
నామంబుసేవలియింతురా నారాయణా ॥నా॥ 40

కవిరాజమానసకల్పకా కమలాక్ష వెంకటనాయకా
భువనేశ్వరేశ్వర విగ్రహాబుధలోకమోక్షానుగ్రహా
శివశక్తియుక్తప్రభా జీవశ్శివాత్మైక్యాభవా
నవనారసింహాభవా నారాయణా ॥నా॥
ఆయాసలేకనునిన్ను నే నర్చించికోర్కెలుగన్నదే
మాయాప్రపంచమునన్ మదిన్ మననంబుచేనినుగన్నదే
శ్రేయంబుగానిహమున్ పరా దేహంబుగామనిగన్నదే
నాయాసదీర్పరవేగమే నారాయణా ॥నా॥
పూజార్హమా శేషాద్రిపై భోగంబులన్ యోగంబులన్
రాజైమహాభక్తావళిన్ రక్షించుసన్నిధిజూచుచున్।
తేజోమయంబైనట్టి మీతిరుమేనుసేవింపుచున్
నైజంబుగానినునమ్మితిన్ నారాయణా ॥నా॥
పుడమిన్ మహాకర్మద్వయంబున జన్మజన్మములందుచున్
బడబానలంబైనట్టియీ భవబంధమానసరాజమున్।
తడబాటుచేవడిలేమిచె దగమెట్టియీతనువారయన్
నడచేబలంబేలేదుగా నారాయణా ॥నా॥
నేనేననేగురుబోధచే నిన్నెగనేకనుగొంటిఁశో
తానైనభావముజూచుచున్ తార్కాణమైసేవింపుచున్।
జ్ఞానుండనై మీసన్నిధిన్ కడతేరిభాగ్యముగన్నదే
నానైష్ఠికంబేయుండుకో నారాయణా ॥నా॥

రామాయనేమీనామముఁ రాజైసురాసురులఁ గూల్చుచుఁ
ప్రేమఁ మునీశ్వరులన్ మనోభీష్టంబుగా రక్షింపుచుఁ।
భూమిఁ జనానందంబుగా భోగింపమేలొందిరెపుచుఁ
నామానసంబుననుందువా నారాయణా ॥నా॥
యోగాదిభోగములఁ సదా యున్నర్ధమేమీనామముఁ
యాగాదివైరాగ్యంబులఁ హెచ్చున్నదేమీనామముఁ।
రోగాదిప్రారబ్ధంబులఁ నీగించుగామీనామముఁ
నాగారిరంజితకేతనా నారాయణా ॥నా॥
దాపైనసద్గురురూపమే దైవానుకూలంబైనచో
ప్రాపైసదాతత్సంగతిఁ ప్రాప్తంబునయ్యేవేళలో।
దీపించుమీస్మరణేగనే దివ్యాంజనంబునచూడగా
నాపెన్నిధిఁ నీవేగదా నారాయణా ॥నా॥
పూజావిశేషము మీపదాంబుజరాజమందర్పింపుచో
నాజీవనాయకుడుఁ నిధానముగానిన్నుఁ గనువేళలో।
వ్యాజంబుగానేకాంతమై పర్నింపుచోమీనామమే
నాజింహ్వాయందేపల్కగా నారాయణా ॥నా॥
ఆయాసలేకను నిన్ను నేనర్చించి కోర్కెలుగన్నదేసత్ఫలం
బాయంబుస్వర్ణాకరషణే నమరున్నమేలేసత్ఫలం।
శ్రేయంబుతోసత్సంగతిఁ జేసేవిధంబేసత్ఫలం
నాయింటగల్గినదేఫలం నారాయణా ॥నా॥ 50

జీవంబున౯ శివరూపమైసిద్ధయిన నందిర౯ నీవేకదా
వేవేలకుర౯ మొదల౯ గనే విర్భూతియుర౯ నీవేకదా।
భావంబున౯ గనిచూడగా ప్రణవస్వరూపమునీవేకదా
నావంశకర్తయునీవెకా నారాయణా ॥నా॥
చేతోముదంబునమీకథల్ చెవిని౯ వినేటందునమహా
నీతి౯ నిధానమున౯ సదా నిగమార్థముల్ గనుటందుబల్।
భీతి౯ జరామరణంబున౯ బిలువ౯ వినేసమయంబున౯
నాతల్లితండ్రివినీవెకా నారాయణా ॥నా॥
కవితావిశేషముగల్గినా ఘనవేణివాణీవాక్సుధా
రసపద్యగద్యముల౯ వచోరచనాభివృద్ధియైయున్నది౯।
వ్యవసాయముర౯ ఫలరాజిచే వెలయించియుండేవృద్ధియుర౯
నావంశకర్తయునీవెకా నారాయణా ॥నా॥
హరుడౌదువాభోధించగా గోప్యంబుజూపేవేళలో
పరుడౌదువాశేషాద్రిపై పవళించియుండేవెంకటే।
శ్వరుడౌదువానాపాలిట౯ సకలంబుచూచేవేళలో
నరుడౌదువాహరియౌదువౌ నారాయణా ॥నా॥
నయమేగ్రహించేసంగతి౯ నానీదనేతనుసంగతి౯
భయమేతొలంగించేసంగతి౯ పరహంసతోగూడేమతి౯
జయమందిమీనామంబున౯ సర్వంబున౯ గనువేళలోనా
నయనంబుల౯ పొడజూపరా నారాయణా ॥నా॥

యేపట్లఁజూచినవేళలో యిహామందెసత్ఫలమందుచుఙ
చూపట్లకనుగొనువేళలో సోహంమ్మనేమీనామముఙ
డాపట్లజింహ్వానుపలుకుచుఙ దైవేగతీయనువేళలో
నాపట్లనెదయుజూతువో నారాయణా ॥నా॥
ఆలోచనాంతరఖేచరై అంతర్ముఖోన్మణిభావమై
లలాటచక్రజ్యోతియై లాక్షానుసంధానుక్ష్యమై।
వాలాయముఙ మీనామమే మననంబుజేసేవేళలో
నాలోననేగాన్పింతువో నారాయణా ॥నా॥
ఆదిన్తుదన్మాయామయం బైనట్టియీతనుసంగతిన్
భేదింపనీవేసద్గురు బ్రంహ్మంబువైతత్సంగతిన్।
నాదానంసద్బోధన్గనే నామంబుజిహ్వాగ్రంబునఙ
నాదైవమైపలికింతువో నారాయణా॥నా॥
జ్ఞానోపదేశోత్సంగతిన్ కన్గంటజూచేవేళలో
మౌనవ్రతోత్సంగంబునన్ మూరాకులి త్రించేతరిఙ
దానోపమానప్రక్రియా దాయంబుగ్గొనువేళలో
నానేత్రముల్నినుజూచుగా నారాయణా ॥నా॥
మానాభిమానంబైన యీమాయాఘటంబునసేసదా
మీనామతారకమేమదిన్ మెండొడ్డిపల్కుచుమీపద।
ధ్యానంబునన్ చెరియించుచున్ ధన్యుండనై యున్నర్థమే
నానోముసత్ఫలమైతగుఙ నారాయణా ॥నా॥ 60

మీనామకీర్తనజేయుచో మిన్నందిభోగములందుచో
జ్ఞానంబునన్ సత్సంగతిన్ కాంచి మేల్ ధ్యానింపుచో।
ప్రాణావసానమునన్ గురోపమశక్తిచేపరమందుచో
నానేర్పువోర్పులునీవెకా నారాయణా ॥నా॥
తేటైనవేదార్థంబులన్ తెలివిచ్చుసద్భావంబులన్
వాటంబులైయుక్తిన్ నిరాఘాటంబులౌశాస్త్రావళిన్
మేటైనభాగవతంబునన్ మిన్నందిసద్గురుబోధలన్
నాటున్నదేమీనామమున్ నారాయణా ॥నా॥
వటపత్రశాయివిమై మహావైభోగశాయివినీవుమై
నిటలాక్షమానసహంసవై నీవేపరబ్రహ్మంబువై
చటులప్రపంచములోవెలిన్ సర్వంబునన్ వెలయింపుచున్
నటనప్రియుండవునీవెకా నారాయణా ॥నా॥
యెందెందుజూచిననీవుమై యిహమందునన్ పరమందునన్
సందేహనీశులవేళలన్ సాక్షిస్వరూపమునీవుమై
నిందాస్తుతుల్ సలిపేయడన్ నీవేసమానుండౌచుయా
నందంబునన్ బొంధింపవా నారాయణా॥నా॥ [గా
నెలమూడువానలుగురియగా నిత్యోత్సవంబులువెలయ
కులముల్ గుణంబులు మేలుగా గోవృద్ధిబల్ పెంపొందగా।
యిలయేడుదీవులునాజ్ఞచే యిరువందగావరచక్రమున్
నలరాజచంద్రునకియ్యవో నారాయణా ॥నా॥

లలితాగమాదులువార్ధిలో లాగించియుండేసోమకుఁ
పొలియించగామీనై మహాభూరిప్రభావము।
దాల్చియాదిగమార్గముల్ గొనితెచ్చిపోనీకన్ సురారినిజంపి మేల్
నలువొందయుఁ గరుణించవో నారాయణా ॥నా॥
తెగువఁ సురాసురులాడిగా దివ్యామృతార్తిఁ ముదం
బుగమందరంబునుకవ్వముఁ బూనేతరిఁ గని వేడ్కతో।
జగమెంచకచ్ఛపరూపమై జలరాశిలోఁ బలు తెప్పగా
నగరాజముఁ దేలింపవో నారాయణా ॥నా॥
బలవంతుడౌ కనకాక్షుచే బడియున్న భూమిని చక్కగా
చెలువొందజేసే వేళలో శ్రీలక్ష్మీనాయకరూపమై
తలల్ కనుల్ విరాట్ దైవాకృతిఁ విశ్వంభరఁ
గలుదిక్కులఁ గిటివైతివె నారాయణా ॥నా॥
పరమప్రియుండై యున్నయా ప్రహ్లాదునెమ్మదిలోను
స్థిరభావుడైలోవెల్గుచుం సృష్టిస్థితుల్ చెలగింపుచో।
వరహేమకశ్యపునిఁ వడిఁ వైహాయసస్థంభమునన్
నరసింహమైపొలియింపవా నారాయణా ॥నా॥
జయభేరిగల్గిన మేటివై శాంతోపనిష్ఠారూఢుడై
దయదానసద్గుణశీలుడై ధర్మాభిరతుఁడ నేయుచుఁ।
భయమందుచోఁ బాగడందుయా బలిచక్రవర్తిని వేడ్కతో
నయమారనుప్పంగింపవా నారాయణా ॥నా॥

ధరలోనరాజులగర్వముఁ దండింపభార్గవరాముఁడై
ఉరుశౌర్యశోభితకార్త వీర్యునియేనియందమతున్న బల్।
కరముల్ సహస్రముల్ తెగఁగండాయుధంబునధీరతఁ
నరకేథరామరుఁడైతివో నారాయణా ॥నా॥
చెడుగైనరావణునిఁ వడిఁ చేజేతనేతూలించివెం
బడిగావిభీషణురాజుగా పాలించిలంకాపట్టణం
బెడజేసిసీతారాముఁడై యిష్టంబులిచ్చుచువార్ధిపై
సడిపింపవోప్లవగంబులఁ నారాయణా ॥నా॥
పదివేసముల్ బహుచిత్కళల్ ప్రబలున్నకృష్ణునితోడుగా
నుదయింపుచో బలరాముఁడై యుండేతరిన్ మార్గస్థితిన్
మదవర్తియైవిహరించుయా మందానిలప్రభయమునా
నదిన్ వెసన్ రానియ్యవో నారాయణా ॥నా॥
భువనంబులన్ దనుజాంగనన్ ఘోలుపొంద నెప్పుదినిన్ సదా
శివపూజచేజయమందుచున్ సృష్టిన్ మహాబలవంతుఁడై।
ప్రణవింపుచో బౌద్ధాకృతిన్ వ్రతభంగమున్ జేసేతరిన్
నవమోహనాంగముబూనవో నారాయణా ॥నా॥
అడుగడుగుదండాలున్ మహా అపరాధముల్ వొడ్డితొదల్
ముదుపుల్ గొనేమలయుప్పవై మూర్తిత్రయంబులునీవు
పుడమిన్ సదా సద్భక్తులన్ పోషించుచున్ [వై
నడికొండపైనెలకొంటివో నారాయణా ॥నా॥

మీనానై తాంబేలయి బల్ మేటికిటీనరసింహాసై
దానోపమానప్రజ్ఞుఁడై దండింపరాములుముగ్గురై।
జ్ఞానప్రబుద్ధబ్రహ్మరూపై కలికావతారమునీవెయై
నానార్థముల్ నీవాదువా నారాయణా ॥నా॥
స్వాభావికానందాబ్ధిలో జలరాసిపైపవళించిసత్ప్రా
భావమందాలోచనై బ్రహ్మాండముల్ గల్పింపమాయా।
భావమైప్రకృతిన్ వినోదార్థంబుగామదినెంచుచో
నాభిన్ అజున్ బుట్టింపవో నారాయణా ॥నా॥
లోగాపయిన్ మీనాకృతిన్ లోనున్నభూమినివీపునన్
లాగింపకూర్మంబై పయిన్ భోగింపవిరాళింపుచున్ యా।
నాగాష్టకంబులుదిక్కులన్ నాటించులక్ష్మీనాథుడై
నాగేంద్రశాయివైయున్నశ్రీ నారాయణా ॥నా॥
గుణనిర్గుణంబులురెండుగా గురుతుల్ హరిహరులంచునై
ఫణిగాకసతీపతీ భావమైపుట్టింపుచున్ గిట్టింపుచున్
ప్రణవంబునన్ త్రైమాత్రకల్ ప్రభవించురీతినినుందువో
నణమోరభేదమునన్ వలెన్ నారాయణా ॥నా॥
కనుగంటిబింబమునీవువై కనుల్ త్రిలోచనుడై పరా
తనువేవిభూతివై మానసస్థళరాజహంసమునీవువై
దిననాథుమండలమార్గమున్ తెలియంగబోధనజేయుచున్
ననుగాచిమన్ననజేతువో నారాయణా ॥నా॥

వినుజాగ్రత్తఁ గనుజాగ్రత్తఁ వివరింపుస్వప్నపుజాగ్రత్తఁ
మనుచుఁ నిధానముగ సుషుప్తిని జాగ్రత్తఁ।
విహరింపుబుద్ధినిజాగ్రత్తఁ తెలివంది మీదివ్యప్రభావము
చూడఁగా నన్ను బ్రోచిరక్షణ జేయవే నారాయణా ॥నా॥
యుగనూడుచున్ దిగనూడుచుఁ యేకోనినాదంబైన చో
నిగమాక్షరద్వయ మేకమై నిత్యప్రభావముజూచుచుఁ
జగమందుయీతనువె జపాజపహంసగాజరియింపుచో
నగధారణాగనుపింతువా నారాయణా ॥నా॥
రోతంటుయీకొంపఁ వెసఁ రోజేసిసద్గురుభక్తిచే
తనున్ గనేతత్సంగతిఁ జేకూరు నెంచ నెనమ్మికఁ।
స్వాతంత్రినై మీనామమే జపియించుచుండేలీలలఁ
నాతోడనీడవుగాభువిఁ నారాయణా ॥నా॥
శ్రీపాదపద్మము లేమదిఁ సేవింపుచుఁ భావింపుచుఁ
చూపేమనోఁ న్మణిభావమై సూర్యప్రభాంతరమందుమీ
రూపంబుచూచేపట్ల యూరూర్ధ్వమైపరంజ్యోతిమైధరఁ
నాపట్లనేనీవుందువా నారాయణా ॥నా॥
ఆధారచక్రాకర్షణా అసురవ్రజాంతకభీషణా
బోధాసమన్వితభాషణా పురుషోత్తమాసంకర్షణా।
రాధాపతే యదువర్ధనా రాజీవలోచనశ్రీజగ
నాథుండవైనన్ను బ్రోవవే నారాయణా ॥నా॥

నేమంబుదప్పనియోగముల్ నిండున్న మానసరాజమున్
నామనంబునఁ సత్సంగతిఁ సత్స్వప్రతానందంబునఁ।
క్షేమంబునఁ గురుభోధచే యుండేదిమీ నామ
ప్రభావముచేతనే నారాయణా ॥నా॥
శ్రామాయనేనామోహ వైరాగ్యంబునఁ దృఢచిత్తుఁడై
కామోపభోగాశ క్రియా కామంబనేముఁ బోతునుఁ।
ధూమంబుగా నగిరింతుబల్ తూర్యంబనేవిల్ బూనిమీ
నామంబనే బాణంబునఁ నారాయణా ॥నా॥
తగియున్న భాగవత పురాతనుతాముసీశ్వరసంఘంబులఁ
పొగడఁ విలాసముఁ వరంబులునిచ్చు పెన్నిధికై వడిఁ
జగతిఁ మనోహరమైన శ్రీ సంపత్కరంబౌ ద్వారకా
నగరంబునవసియింపవ్రా నారాయణా ॥నా॥
అరలేనిసద్భక్తిఁ మనో హరమైనమీపదపద్మముల్
గురిగాజపాజపమందు సద్గురుబోధచేనెరనమ్మికఁ।
స్మరియించుచుఁ విహరింతుమేల్ నాహృత్సదామోక్షే
చ్ఛనై। నరసారథీవనవయ్య శ్రీ నారాయణా ॥నా॥
ముందేమదిఁ నినుఁ వరంబునప్రతుగాకోరున్న యా
నందంబు చెలువొందఁగఁ భువిఁ నవమోహనాకారంబు
[నఁ। నందవ్రజంబున కెల్ల శ్రీనాథుండవై చెలువొందవో
నందాత్మజాగోవింద శ్రీ నారాయణా ॥నా॥

వసుదేవదేవకులఁ మనోవాంఛల్ ఫలియించగాఁజూచిసం
తసమంది శ్రీకృష్ణుండవై దైత్యారివై యుదయింపవే
అసమానబ్రహ్మానంద యోగారూఢసద్భక్తాళిమానస
రాజహంసవై యుండవో నారాయణా ॥నా॥
భగవాఁ హరేమీ పాదాబ్జరేణువుసోకినఁ
తెగిపోవుదుష్కరపాపముల్ తెలివండిమేలెట్లంటివా
మగణాదిసప్తగణంబులఁ మలినంబులఁ తెగిపోవదో
నగణంబుగూడేవేళలో నారాయణా ॥నా॥
నిల్కడగనేవేదాంతపెన్నిధిలో గురూక్తులుకవ్వమై
చిల్కఁ సుధారసజాతమై జీమూతమామీనామముఁ
బల్కుఁ మహానందంబుగా భావించినామది జేర్చినా
నాలుకన్ జపంబేజేయుదుఁ నారాయణా ॥నా॥
బలుగాఢమాయాదేహ సంబంధంబులఁ తెగిపోవగా
గల్గెన్ సదాయిఖమేలుగా కైవల్యమేగలదంచు
మేలుగాహృదాంబుజమందు సామీప్యమామీనామ
మున్ నాల్గక్షరంబులపల్కుచున్ నారాయణా ॥నా॥
కామోపభోగములున్ నిరాకరియనాగురోపమభోధచే
కామించిపత్సాంగత్య సుజ్ఞానాంజనభక్తిచే
ధీమాధురిన్ భవదంఘ్రులన్ దివ్యంబుగాపొడగంటిమీ
నామంబనేముకురంబునన్ నారాయణా ॥నా॥

చటులప్రభావమునన్ మహాసౌందర్యమింపొందగన్ వచ
స్ఫుటగీతనాదోత్ప త్తియవు సూళాదితాళప్రక్రియా
నిటలాక్షునిన్ వలెగోపికా నివహంబులో బలువేడుకన్
నటనంబు శాయవో మేలుగా నారాయణా ॥నా॥

బలరామకృష్ణానంతగో పాలకాచ్యుత కేశవా
బలబంధనామర శేవితా బ్రంహాండనాయక మాధవా
ఫలలాశనాంతరమాని హృత్పంకేరుహాననదీపికా
నలినాక్షగోవింద శ్రీ నారాయణా ॥నా॥

శయనించు వేళలో పానమున్ జేసేతరిన్ సత్సంగతిన్
క్రీయలన్ సదాచారంబులన్ గీష్టోదసంవాదంబులన్
భయభక్తులన్ గురుయుక్తులన్ భావించి నేమము చూడగా
నయనాగతిన్ మిముగోరుదున్ నారాయణా ॥నా॥

యనలేనిపాపము జేసితిన్ యెన్నొన్నొ పోకలబోయితిన్
ననరానిపల్కులు పల్కితిన్ ననృతంబులే సభనాడితిన్
వినరానిసుద్దులు వింటిని నీవెకానన్యము లేదుగా
నను బ్రోచిరక్షణ జేయవె నారాయణా ॥నా॥

ధరలో నస్రీగరపాకనా ద్వారసత్కృతీశ్వరరాట్ వా
కరనారణానందుడు సద్గురువాక్యసంమతిమీర సు
స్థిరబుద్ధిచేతకంబుగా జేసెన్ బుధావళి మేలనన్
పరమాత్మ వెంకటకృష్ణ శ్రీ నారాయణా ॥నా॥

చందంబులోనందంబుగా నందంబునుప్పొంగించు మేల్
బృందంబుల్లాముత్తావళిన్ చేర్కొన్నఁ బల్ శాస్త్రంబులన్
పొందెన్ లయన్ రాగంబునన్ పూర్ణంబుగా బక్కఁ భు
విన్ నరావళీవృత్తంబందు శ్రీ నారాయణా ॥ నా॥

సంపూర్ణము